చికిత్స పొందుతూ యువకుడి మృతి

వినాయక్‌నగర్, నవంబర్ 27: ఆరు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాలూర్ గ్రామానికి చెందిన అజయ్(24) చికిత్స పొం దుతూ మంగళవారం మరణించాడని ఎస్సై మహ్మద్ ఆరీఫ్ బుధవారం తెలిపాడు. అజయ్ ఈనెల 22వ తేదీన బైక్‌పై వెళ్తూ.. అదుపు తప్పి స్తంభా న్ని ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన అతడిని నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానకు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళ వారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

వినాయక్‌నగర్, నవంబర్ 27: పెండ్లి చేసుకోవాలని బాలికను వేధించిన యువకుడిపై ఫోర్త్ టౌన్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్లు సమా చారం. ఇంటర్ చదువుతున్న బాలిక ఆటోలో ఇంటికి వస్తుండగా ఓ యువ కుడు తన మిత్రులతో కలిసి అడ్డుకున్నాడు. బాలికను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకోవాలని ఆమెపై ఒత్తిడి తెచ్చాడు. ఆటో డ్రైవర్ అతడిని నిలదీయగా.. అడ్డువస్తే బాగుండదని హెచ్చరించాడు. ఆటో డ్రైవర్ బాలికను ఇం టి వద్ద దింపేశాడు. దీంతో బాలిక జరిగిన విషయం ఇంట్లో వారికి చెప్పిం ది. వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించనున్నట్లు సమాచారం.

అదృశ్యం కేసు నమోదు

వినాయక్‌నగర్, నవంబర్ 27: నగరంలోని పూలాంగ్‌కు చెందిన నరేశ్ ఈ నెల 22న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫోర్త్ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నా మని, వివరాలు తెలిసిన వారు 8712659840, 08462-234750 నంబ ర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై శ్రీకాంత్ బుధవారం తెలిపారు.

వ్యక్తి మృతికి కారణమైన ఒకరికి ఏడాదిన్నర జైలు

రుద్రూర్, నవంబర్ 27: ఒకరి మృతికి కారణమైన వ్యక్తి ఏడాదిన్నర జైలు శిక్ష విధిస్తూ బోధన్ కోర్టు అడిషనల్ జడ్జి సాయిశివ బుధవారం తీర్పు వెల్లడిం చారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సై సాయన్న తెలిపారు. మండ లంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన త్రిశూల్‌శంకర్ 19 జూలై 2016లో బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. సులేమాన్‌నగర్‌కు చెందిన షేక్ లతీఫ్ మోపెడ్‌తో అతడి బైకును ఢీకొట్టాడు. దీంతో త్రిశూల్ శంకర్ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును పరిశీలించిన జడ్జి నిందితుడికి ఏడాదిన్నర జైలు శిక్షతోపాటు రూ.వేయి జరిమానా విధిం చారు. బాధితుల తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ రాణి వాద నలను వినిపించారు. సాక్షులను ఎస్సై సాయన్న, కానిస్టేబుల్ బి.గణపతి హాజరు పరిచారు.

జోగిపేట వద్ద రోడ్డు ప్రమాదం

- కోటగిరి మాజీ జడ్పీటీసీ, ఆయన కుమారుడు దుర్మరణం
- భార్య, కోడలికి గాయాలు

శివరాజ్‌దేశాయ్, రాజాదేశాయ్ (ఫైల్)

కోటగిరి(పొతంగల్), నవం బర్ 27: సంగారెడ్డి జిల్లా జోగిపేట వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోటగిరి మాజీ జడ్పీటీసీ శివ రాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజా దేశాయ్ మృతిచెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. శివరాజ్ దేశాయ్ భార్య, కుమారుడు, కోడలితో కలిసి బుధవారం కారులో హైదరాబాద్ బయల్దేరారు. జోగిపేట వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొ నడంతో ప్రమాదం జరిగింది. దీంతో ఆయనతోపాటు కొడుకు మృతిచెందారు. భార్య, కోడలికి గాయాలయ్యాయి. మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన శివరాజ్ దేశాయి సర్పంచ్, కొత్తపల్లి సొసైటీ చైర్మన్, సీడీసీ చైర్మన్, జడ్పీటీసీగా పదవీ బాధ్యతలను నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన మృతిపై రాజకీయ నాయకులు, అభిమా నులు దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. తండ్రీకొడుకు మృతితో గ్రామంలో విషాదం నెలకొన్నది.

PUBLIC NOTICE

It is to inform and cautioned to the general public my client **Uppari Naga Bhushanam, S/o: Uppari Poshetty, Age: 38 Years, Occ: Employee, R/o: H.No. 1-4-1084, L.B.S. Nagar, Bodhan, Nizamabad, Telangana-503 185** is the legal heir states that, Uppari Naganna is his great grand father and he is the Original Owner and peaceful possessor of the survey No: 78, 79, 80, 81, 84/1, 84/2, 109, 109/ఆ, 113 located at: Lad Mavandi (Village), Bodhan (Mandal) Nizamabad (District), Telangana and Survey Bearing No: 396, 89, 223, 229, 384, 215, 222, 194, 221, 219, 221, 227, 228, 195, located at: Bellal Tarfa (Village), Bodhan (Mandal) Nizamabad (District), Telangana **(herein after referred as schedule property)** Total admeasuring Ac. 59-10 Guntas subsequently his heirs partitioned the said property, and my client grandfather Chinna Sayanna Devolved this property as legal heir, while matter stood thus, my client grandfather died Chinna Sayanna intestate and my client mother Uppari Savithri, W/o. Uppari Poshetty, Age: 59 Years, Occ: House Wife, H.No: 1-4-1059m, L.B.S. Nagar, Bodhan, Nizamabad, Telangana-503 185 devolved about **Ac. 9-20 Guntas property as legal heir in the above said schedule property without metes and bounds,** while matter stood thus my client mother Uppari Savithri, W/o.Uppari Poshetty, has colluded with my client brother Srikanth, S/o: Uppari Poshetty, Age: 31 Years, Occ: Employee, R/o: H.No: 1-4-1059, L.B.S. Nagar, Bodhan, Nizamabad, Telangana-503 185 and they are trying to alienate the said schedule property to third parties by denying the legal right of my client further my client is planning to file a suit before the concerned Hon'ble court for claiming his right, hence It is cautioned and warned to the general public not to deal any kind of the transaction regarding the said schedule property if doing so it will be their own risk and cost and will be prosecuted by law and all the transaction will become null and void. If any person or persons needed further clarification, please contact undersigned to the below mentioned address and contact number.

Aditya Law Firm
Laxmikantham T Vukkalkar,
Pawan T Vukkalkar, Manoj T Vukkalkar,
Vinay T Vukkalkar, Advocates - **9704829022,**
H.No: 3-112/6/3, Bheem Reddy Nagar Colony, Boduppal, Uppal Depot, Hyderabad, Telangana-500 092.

పశువైద్య శిబిరం

మాక్లూర్, నవంబర్ 27: మండలంలోని గుంజిలి గ్రామంలో జిల్లా పశు గణా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం బుధవారం నిర్వహించారు. మండల పశు వైద్యాధికా రులు కిరణ్ దేశ్‌పాండే, ఉమామ సాహెబ్ మాట్లా డుతూ ఎదకురాని 22 పశు వులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, ఐదు గేదె లకు కృతిమ గర్భధారణ, 24 దూడలకు నట్టల నివా రణ మందులు తాగిం చారు. 15 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. కార్యక్రమానికి జిల్లా పశు అభివృద్ధి సంస్థ ఈవో మజీద్ పశువులకు చికిత్స చేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్పందన, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలి

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణ్‌కుమార్

రుద్రూర్, నవంబర్ 27: విద్యార్థులకు అందించే భోజనం కలుషితం కాకుండా జాగ్ర త్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. రుద్రూర్‌లోని కస్తూర్బా విద్యాల యం, అంగన్‌డాడీ సెంటర్‌ను ఆయ న బుధవారం సందర్శించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారు చేసేందుకు నాణ్యమైన ఆహార పదా ర్థాలను వాడాలని, వంట చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతి వంటకంపై మూతలు తప్పనిరిగా ఉంచాలని నిర్వాహకులను ఆదే శించారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే అధి కారుల దృష్టికి తేవాలని సూచించారు. విద్యార్థులు వారికి అందించే భోజనం నాణ్యతను పరిశీలించేం దుకు విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. అనంతరం రుద్రూర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి రైతులకు అందించే నూతన వంగడాల వివరాలను తెలుసుకున్నారు. ఆయనవెంట తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేశ్ బాబు, ఎంపీవో గంగాధర్, కస్తూర్బా పాఠ శాల ప్రత్యేక అధికారిణి శ్యామల ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి, నవంబర్ 27: సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐడీఆ ర్ఎం రెండో జాతీయ మహాసభల కరపత్రాలను సంఘం నాయ కులు కమలాపురం రాజన్న, పి.నర్సింగరావు, ఎం.నరేశ్, ఎస్.శ్రీని వాస్, కుషాల్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కమలాపురం రాజన్న మాట్లా డుతూ.. జాతీయ మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహించను న్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభలను విజయ వంతం చేయాలని కోరారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అట్టహాసంగా ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఐఎంఏ నూతన కార్యవర్గ సభ్యులు

ఖలీల్‌వాడి, నవంబర్ 27: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 2024-25 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని స్థానిక ఐఎంఏ హాల్‌లో జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు డాక్టర్ ఏలేటి రవీందర్‌రెడ్డి బుధవారం చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డాక్టర్ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొంటూ.. ప్రభుత్వ వైద్య రంగానికి, ప్రజలకు వారధిగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వైద్యమండలి రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, సభ్యులు రాజ్‌కుమార్, విష్ణు, దామోదర్‌రావు, శ్రీశైలం, రాజేంద్రప్రసాద్, శ్రీహరి, రామ్మోహన్‌రావు, సుభాష్, వినోద్‌కుమార్ గుప్తా, డీఎల్ఎన్ స్వామి, సాంబశివరావు, శివప్రసాద్, ఆకుల విశాల్, విక్రమ్‌రెడ్డి, హరీశ్‌స్వామి, శ్రీధర్‌రావు, అర్చన, గ్రీష్మ, రాజేందర్, వి.రాజేశ్, రషీద్‌అలీ, ఫరీదాబేగం, నాగార్జున, మురళీకృష్ణ, గోవింద్, కృష్ణ, వేణుగోపాల్, దీపక్ రాథోడ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సదస్సుకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందూర్ (మోస్రా), నవంబర్ 27: బాన్సు వాడలో బుధవారం నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి చందూర్, మోస్రా మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. చందూర్ మండ ల నాయకుడు, మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరి మాధవరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు జిల్లా ఇన్‌చార్జి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ అభ్యున్నతి ని కృషిచేస్తామన్నారు.

ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర కీలకం

డిచ్‌పల్లి, నవంబర్ 27: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కాలోజీ నారాయణరావు యూనివర్సిటీ హెల్త్ సైన్స్ ఎన్ఎస్ఎస్ బృందం బుధవారం డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ శివారులోని తిరుమల డెంటల్ కాలేజ్ లో రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు హెచ్ ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పిం చారు. ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర కీలకమని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ప్రతిభా శివకుమార్, హోప్ సంస్థ కో-ఆర్డినేటర్ భవాని, లింక్ వర్కర్ డీఆర్పీ సుధాకర్, జోనల్ సూపర్‌వైజర్ జ్యోతి, కళా శాల విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఐవీపై పెయింటింగ్ వేసి ప్రతిభ చూపిన విద్యార్థు లను అభినందించారు.

108లో ఈఎంటీ, పైలట్ల ఉద్యోగ నియామకాలు

ఖలీల్‌వాడి/ జక్రాన్‌పల్లి, నవంబర్ 27: ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా 108లో పని చేయడానికి ఉద్యోగాల నియామకాల కోసం ఇంటర్వ్యూలను గురు, శుక్ర, శని, సోమ వారాల్లో నిర్వహించనున్నట్లు ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా పోగ్రాం మేనేజర్ గాదం మధుకుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీకాంత్ బుధవారం ఒక సంయుక్త ప్రకట నలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ దవాఖానలోని 108 గదిలో ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) ఉద్యోగాల కోసం బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఫార్మసీ, డీఫార్మసీ, జీఎ న్ఎం, డీఎంఎల్‌టీ, పైలట్ ఉద్యోగాల కోసం ఎస్సెస్సీ పాసై బ్యాచ్ నంబర్ కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉండి 22-30 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ పత్రాలను తీసుకొని రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 91007 99161, 80746 52252 నంబర్లలో సంప్ర దించాలని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

సారంగాపూర్, నవంబర్ 27: రైతుల సమస్యలను పరిష్క రించాలని మండలంలోని మల్కాపూర్ తండా గ్రామాభి వృద్ధి కమిటీ సభ్యులు ఆర్డీవో రాజేంద్రకుమార్‌ను కోరారు. ఈ మేరకు బుధవారంఆయనను కలిసిన వీడీసీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. గ్రామ శివారులోని 179, 180 సర్వే నంబర్లలో ఉన్న అసైన్డ్ భూముల్లో ఏండ్లు పంట సాగు చేసుకుంటున్నప్పటికీ ఇంతవరకు ధరణి పాస్ బుక్‌లు ఇవ్వలేదన్నారు. దీంతో ప్రభుత్వ పథకాలు రైతులు పొందలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో స్పందిస్తూ డిసెంబర్ 5వ తేదీలోగా సర్వే నిర్వహించి, పాస్‌బుక్‌లు అందించేందుకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఆర్డీవోను కలిసిన వారిలో వీడీసీ చైర్మన్ రమేశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి విస్లావత్ అర వింద్, కోశాధికారి బానోత్ గోపాల్‌నాయక్, సభ్యుడు సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న మల్కాపూర్ తండా వీడీసీ బాధ్యులు

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థులు ఎంపిక

సిరికొండ, నవంబర్ 27: మండలంలోని తూంపల్లి పాఠ శాలకు చెందిన 11 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నగేశ్ బుధవారం తెలిపారు. ఇటీవల కామారెడ్డిలో నిర్వ హించిన అండర్-14 ఎస్‌జీ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంఈవో రాములు, వీడీసీ సభ్యులు అభినందిం చారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఈనెల 29, 30, డిసెంబర్ ఒకటో తేదీల్లో కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్‌లో నిర్వహిం చనున్నట్లు పీడీ తెలిపారు.

హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి చెకుముఖి పోటీలకు..

కోటగిరి(పొతంగల్), నవం బర్ 27: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖి పోటీల్లో కోటగిరి మండలంలోని పలుపాఠశాల లకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. నిజామాబాద్ మాధ వనగర్‌లోని ఎస్ఎస్ఆర్ డిస్కవరీ స్కూల్‌లో నేడు గురువారం జిల్లా స్థాయి పోటీలు ఉంటాయని జన విజ్ఞాన వేదిక జిల్లా విద్యా కమిటీ కన్వీనర్ మల్లికార్జున్ బుధవారం తెలిపారు.

వాహనాల తనిఖీ

వాహన పత్రాలను తనిఖీ చేస్తున్న అధికారులు

రెంజల్, నవంబర్27: మండలంలోని సాటాపూర్ శివారులోని జాతీయ రహదారిపై రవాణా, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటిం చని నాలుగు లారీలు, రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బోధన్ రవాణా శాఖ అధికారి డి.శ్రీని వాస్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎస్సై సాయన్న, గిర్దవర్ రవికు మార్, సిబ్బంది పాల్గొన్నారు.

ముప్కాల్ ఎంపీడీవోగా నరేశ్ ఆనంద్

ఎంపీడీవోను సన్మానిస్తున్న అధికారులు

ముప్కాల్, నవంబర్ 27: ముప్కాల్ ఎంపీడీవోగా ఎన్.నరేశ్ ఆనంద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వేములవాడ నుంచి బదిలీపై ముప్కాల్‌కు వచ్చారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి

పనులను పరిశీలిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, అధికారులు

మాక్లూర్, నవంబర్27: మండలంలోని బొంకన్ పల్లి, ముల్లంగి(బీ) గ్రామాలకు సాగు నీరందించే ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. బుధవారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి బొంకన్‌పల్లి, ముల్లంగి(బీ), ధర్మోరా వద్ద కొనసా గుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కృషితో రూ.11కోట్లు మంజూరు చేయించానని అన్నారు. వానకాలం వరి కోతలు పూర్తయినందున మిగిలిన పైప్‌లైన్ పనులు వేగ వంతం చేయాలని సూచించారు. మొత్తం 5.5 కిలో మీటర్ల పైప్‌లైన్ వేయాల్సి ఉండగా 3.2 కిలో మీటర్లు పూర్తి చేశారని, 2.3 కిలోమీటర్ల మేర పనులు జరగాల్సి ఉందన్నారు. రెండు గ్రామాల్లోని సుమారు 1,100 ఎకరాలకు సాగునీరందుతున్న దని అన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ డీఈ రవి కుమార్, ఏఈ దివ్యభారతి, సూపర్‌వైజర్, రెండు గ్రామాల రైతులు రమణారావు, శ్యాంరావు, ప్రమోద్, గోపాల్, లక్ష్మణ్, సంపత్, అమృత్, గంగారాం తదితరులు ఉన్నారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి

కమ్మర్‌పల్లిలో సర్వే డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

మోర్తాడ్/రెంజల్, నవంబర్ 27: ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఆర్‌డీవో సాయాగౌడ్ అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీ పనులను పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో రాజశ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనే యులు, ఏపీవో విద్యానంద్ ఉన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో కొనసా గుతున్న ఆన్‌లైన్‌లో నమోదు కేంద్రాన్ని బోధన్ డీఎల్పీవో మధుకర్ తనిఖీ చేశారు. స్టికర్లు అతి కించి సర్వే చేయకుండా మిగిలిన ఇండ్ల యజమా నులను ఫోన్‌లో సంప్రదించి వివరాలను సేకరిం చాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

యాసంగి వరి నారు పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ఏర్గట్ల, నవంబర్ 27: చలి తీవ్రత ఎక్కువైనందున యాసంగి వరి నారు మడి సిద్ధం చేసుకుంటున్న రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసా యాధికారి వైష్ణవ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. మొదట నారుమడిలో బాగా కుళ్లిన పశువుల ఎరువు లేదా వర్మికంపోస్టు వేసుకోవాలని పేర్కొన్నారు. చలి తీవ్రత కారణంగా భాస్పరం లోపం ఏర్పడి నారు ఎదుగుదల లోపిస్తుందని పేర్కొన్నారు. దీని నివారణకు భాస్పరం ఎరువును దుక్కిలో మోతాదుకు రెట్టింపు వేసుకోవాలని సూచించారు. నారుమడిని సాయంత్రం వేళల్లో పాలిథీన్ షీట్ లేదా పట్టాలతో కప్పి ఉంచి ఉద యాన్నే తీసివేయాలని పేర్కొన్నారు. జింక్ లోపం ఉంటే దాని నివారణకు జింక్ సల్ఫేట్ పిచికారీ చేసు కోవాలని, రోజూ సాయంత్రం నారుమడికి నీరు పెట్టి ఉంచి ఉదయాన్నే తీసివేయాలని, మళ్లీ కొత్త నీరు పెట్టాలని తెలిపారు. సందేహాలుంటే ఏఈవోను సంప్రదించాలని సూచించారు.

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్27: విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ప్రముఖ చార్టెట్ అకౌంటెంట్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలో కొనసాగుతున్న హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శిం చారు. విద్యార్థులతో మాట్లాడారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్27: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేం దర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాలన్నారు.

పాఠశాల తనిఖీ

ఎడపల్లి, నబంబర్ 27: మండలంలోని ఏఆర్‌పీ క్యాంపు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో అశోక్ సందర్శించారు. ఏడాది క్రితం దాత ఎడమంటి కృష్ణారెడ్డి సాయంతో ఏర్పాటు చేసిన గణిత ల్యాబ్‌ను పరిశీలించారు. విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టేం దుకు ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆలూర్, నవంబర్27: మండలంలోని కల్లెడి గ్రామంలో పలువురు బాధి తులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేపీ మండల అధ్యక్షుడు గంగొళ్ల ప్రశయ్ తేజ్ బుధవారం అందజేశారు. 12 చెక్కులు మంజూరు కావడంతో బాధి తుల ఇండ్లకు వెళ్లి అందజేశామని పేర్కొన్నారు.

నేటి నుంచి బీసీ హాస్టల్ విద్యార్థుల క్రీడోత్సవాలు

బోధన్, నవంబర్ 27: జిల్లాలోని పాఠశాల, కళాశాలలకు సంబంధించిన బీసీ వసతిగృహాల విద్యార్థుల జిల్లాస్థాయి క్రీడా పోటీలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో రెండు రోజులపాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. 30న కల్చరల్ కార్నివాల్ నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రిటైర్డ్ హెచ్ఎంకు సన్మానం

మాక్లూర్, నవంబర్27: మండలంలోని గొట్టుముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం సచ్చిదానంద్ ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో అశోక్ హెచ్ఎం దంపతులను ఉపాధ్యాయులతో కలిసి సన్మానించారు. కార్య క్రమంలో ఎంఈవో సత్యానారాయణ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

ముప్కాల్ నవంబర్ 27: హైదరాబాద్‌లో డిసెంబర్ 7 నుంచి 10 వతేదీ వరకు నిర్వహించనున్న 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్ షిప్ ఉమెన్స్(బాలికల) పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టును గురువారం ఎంపిక చేస్తామని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముప్కాల్‌లోని భూదేవి ఇండోర్ స్టేడియంలో రిపోర్ట్ చేయా లని సూచించారు. ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, బరువు 75కిలోల లోపు ఉండాలని పేర్కొన్నారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పి స్తామని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984